

చనిపోయిన దేశం మాత్రమే వీరులను స్మరించుకుంటుంది. నిజమైన దేశం మాత్రం వీరులను ఉన్నప్పుడే గౌరవించుకుంటుంది.

- అబ్దుల్ గఫార్ ఖాన్


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 12 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 27-09-2020 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## అమరావతి రైతులకు అండగా జనసేన పార్టీ తరుపున హైకోర్టులో ఆఫిడవిట్ దాఖలు చేసిన టి. శివ శంకరరావు గారు



న్యూస్ ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ తరుపున ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి టి. శివశంకరరావు గారు హైకోర్టులో ఆఫిడవిట్ దాఖలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న 3 రాజధానుల అంశాన్ని జనసేన పార్టీ విముఖత చూపుతోంది. ముఖ్యంగా అమరావతి రైతులకు న్యాయం జరగాలని ఆదిశగా పోరాటం చేస్తుంది. ఒకే రాజధానిగా మిగతా 13 జిల్లాలు అభివృద్ధి చెందాలని జనసేన అభిమతం అని అన్నారు. ప్రభుత్వాలు మారినపుడల్లా అధికారంలోకి వచ్చిన పార్టీలు ప్రభుత్వ విధానాలను మార్చకూడదు. గత ప్రభుత్వ విధానాల్లో అక్రమాలుంటే వాటిని సరిదిద్దుకుంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాజధాని భూములిచ్చిన రైతులు, భాగస్వామ్యుల అభిప్రాయాలు తీసుకుంటే రైతుల విశ్వాసాన్ని ఉల్లంఘించినట్లుగా భావించాల్సిన అవసరం ఉండేది కాదు. రైతులు ప్రభుత్వానికి భూములు ఇచ్చారే తప్ప.. రాజకీయ పార్టీలకు, ప్రైవేటు సంస్థలకు కాదు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రైతులతో ఒప్పందం చేసుకుంది. దానికి చట్టబద్ధత ఉంది. రాజధాని తరలించడం జనరల్ క్లాజ్ చట్టంలోని సెక్షన్ 6(బీ)(సీ)లకు విరుద్ధం. పాలనా వికేంద్రీకరణ, సీ ఆర్ డీ ఏ రద్దు బిల్లుల ఆమోదం విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించలేదు. గవర్నర్ బిల్లులపై సంతృప్తి చెందినంత మాత్రాన ( వివరాలు 4 లో )

## గండికోట రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి: జనసేన పార్టీ డిమాండ్



కడప ( జనస్వరం ) : కడప జిల్లా కొండాపురం మండలం గండికోట జలాశయం ముంపు గ్రామాలు 23వ రోజు ఆందోళన చేస్తున్నాయి. గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా కొండాపురం మండలంలో 26.85 టీఎంసీల సామర్థ్యంతో గండికోట జలాశయం నిర్మించారు. ఇందులో ముంపుకు గురైన 14 గ్రామాలు ఇప్పటికే ఖాళీ చేయించారు. కానీ ప్రస్తుతం 12 టీఎంసీలకు మించి నిల్వ చేయలేని పరిస్థితి. ఈ ఏడాది ఎలాగైనా పూర్తిగా జలాశయం నింపుతామని సీఎం జగన్ రెడ్డి హామీ ఇచ్చారు. అది ఇంకా సాకారం కాలేదు. అది సాధ్యం అవ్వాలంటే కొండాపురంలోని 3066 ఇళ్లను, తాళ్ల పొద్దుటూరు ఎర్రగుడి చామలూరు, రేగడిపల్లి, ఏటూరు, పి అనంతపురం, సుగ మంచిపల్లె, గ్రామాల్లో 5,647 ఇళ్లను ఖాళీ చేయించాలి. పునరావాస ప్యాకేజీ కింద ప్రభుత్వం 669 కోట్లు మంజూరు చేసింది. అయినా పరిహారం పంపిణీ చేయలేదు. పునరావాస కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించి ఇప్పటికి ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. అసలు ఇప్పుడు కరోనా మహమ్మారి విజృంభిస్తున్న వేళ ఉన్న ఇల్లు ఖాళీ చేసి ఎక్కడికి వెళ్లాలి అనగారిన వర్గాలు ప్రజలు? భార్య పిల్లలను పశువులతో ఏ ఊరిలో తల దాచుకోవాలి? ఎక్కడ ఉండాలో కనీసం ప్రభుత్వ అధికారులు కూడా స్పందించకపోవడం? ఆపై ఖాళీ చేయాలని అధికారులు పోలీసుల ద్వారా గ్రామ మహిళలను ( మిగతా వివరాలు 3 లో )

## వరద ముంపు గ్రామాలలో పర్యటించిన పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషకుమారి



పిఠాపురం ( జనస్వరం ) : పిఠాపురం నియోజకవర్గం గోల్లప్రోలు సూరంపేటలో జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు పర్యటించారు. గొల్లప్రోలులో వరద ముప్పు కి గురైన నీటమునిగిన పంట పొలాలు, కాలనీలను పరిశీలించి బాధితులను పరామర్శించారు. దశాబ్దాల కాలంగా గొల్లప్రోలు గ్రామంలో, సూరంపేట ప్రాంతంలో చిన్న చినుకులు పడినా నడవలేని పరిస్థితి అందులోనూ సుద్దగడ్డ, ఏలేరు, గోదావరి నీటి ఉధృతి పెరిగినప్పుడు గ్రామంలోకి రాకపోకలు ఉండకపోగా, కనీసం త్రాగడానికి నీరు కూడ లేని పరిస్థితి ఉందని అన్నారు. దశాబ్దాలుగా నాయకులు మారిన ఇప్పటికీ అదే పరిస్థితి. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎదురు చూస్తున్న సమయంలో జనసేన పార్టీ దీనిని సాధారణ సమస్యల కాకుండా భావితరాలను దృషిలో పెట్టుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే దిశగా సాగుతుంది అని అన్నారు.

## పవన్ కళ్యాణ్ గారిపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు చేసిన వారిపై ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు



అనంతపురం ( జనస్వరం ) : ఈ మధ్య కాలంలో మొబైల్ ఉన్న ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలు వాడటం అలవాటు చేసుకున్నారు. అయితే కొందరు అధికార, ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన కార్యకర్తలు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఫోటోలను మార్ఫ్ చేసి అసభ్యకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం చూస్తున్నాం. ఈ మధ్య మరి విచ్చలవిడితనంతో పోస్టులు పెట్టడం అలవాటుగా పరిపాటు అయింది. కొందరు అలాంటి సామాజిక ఖాతాలను అంతర్జాలంలో సంబంధించిన సైబర్ డిపార్ట్ మెంట్ లకు పలు మార్లు ఫిర్యాదులు చేసినా, పోలీసుల నుండి ఎటువంటి స్పందన లేదు. వివరాల్లోకి వెళ్తే అనంతపురం జిల్లా ఉరవకొండ స్థానిక జనసేన నాయకుడు చంద్రశేఖర్ జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద మరియు జనసేన పార్టీ మీద అసభ్యకరంగా మాట్లాడిన, మార్ఫ్ ఫోటోలు చేసిన ఖాతాలను సేకరించి, పూర్తి ఆధారాలతో స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు ( వివరాలు 3 లో )

## మహబూబ్ నగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి చర్చా కార్యక్రమాలు




మహబూబ్ నగర్ ( జనస్వరం ) : జనసేన పార్టీ బలోపేతం కోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు పి.రఘు గారు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ వంగ లక్ష్మణ్ గౌడ్ గారు హాజరై మహబూబ్ నగర్ జిల్లా జనసైనికులకు పార్టీ బలోపేతం గురించి పార్టీ సిద్ధాంతాల గురించి, పవన్ కళ్యాణ్ గారి ఆశయాల గురించి సూచనలు సలహాలు తెలియజేసారు. జనసేన నాయకులు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో కూడా జనసేన పార్టీ అధికారంలోకి రావడానికి అందరం కలిసి కట్టుగా శ్రమిద్దామని, జనసేన ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది అన్నారు. జనసేన పార్టీ వారసత్వ రాజకీయాలు, దోపిడి రాజ్యాన్ని చేసే పార్టీలా కాకుండా యువతకు పాతికేళ్ళ భవిష్యత్తుని ఇచ్చే పార్టీగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## వరదల పట్ల నెల్లూరు సిటీ ప్రజలను అప్రమత్తత చేయలేకపోవడం జలవనరుల శాఖ ఘోర వైఫల్యం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి నేడు నెల్లూరు సిటీలో పెన్నా వరద ధాటికి నీట మునిగిన వెంకటేశ్వరపురం, జనార్ధనరెడ్డి కాలనీ ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలలుగా రాష్ట్రంలో కృష్ణా నది, గోదావరి నదులకు వరదలు వచ్చిన పరిస్థితి అందరం చూసామన్నారు. కృష్ణా నదికి వరద పోటెత్తినప్పుడు పోతిరెడ్డిపాడు ద్వారా సోమశిలకు జలాల తరలింపు జరుగుతోందన్నారు. అదే తరహాలో పెన్నానది క్యాచ్ మెంట్ ఏరియాలో పడే వానలు ద్వారా కూడా సోమశిల నిండుతోందన్నారు. రెండు నెలలుగా సరైన వ్యూహంతో ఆ నీటిని ఉపయోగించుకుని ఉంటే ఈ పాటికి కండలేరు జలాశయం కూడా పూర్తిగా నిండి ఉండేదన్నారు. కానీ ఆర్భాటలకు పోయే జలవనరుల శాఖా మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పెన్నానదిని డ్రోన్ షాట్ వీడియోలు తీయించుకునేందుకు, సోమశిలలో జలాలను విడతల వారీగా కాకుండా అన్ని గేట్లను ఒక్కసారిగా ఎత్తే వ్యూహం రచించారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి అనావృష్టి కారణంగా ఏర్పడే కరువు ఎంత దరిద్రమో, ( వివరాలు 4 లో )

# మార్పు కోసం ఆశయాలతో చేస్తున్న యుద్ధం... అదే మన పాతికేళ్ళ ప్రస్థానం...

## సంపాదకీయం

ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తూ ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజలను పరిపాలించటానికి రాజకీయ పార్టీలు అవసరం. ఎవరి పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి వారు చేపట్టే పనులు మేనిఫెస్టో రూపంలో ప్రజల ముందుంచి ఎన్నికల సమరంలో విజయం వరించిన వారే రాష్ట్రాభివృద్ధికి వారధులుగా ప్రగతి పథంలో నడిపించే రథసారథులు. వారసత్వ రాజకీయాలు, ప్రలోభ రాజకీయాలను దాటి సరికొత్త నినాదం 'జీరో బడ్జెట్' రాజకీయాలతో నవశకానికి నాంది పలికింది 'జనసేన పార్టీ' ఒక పార్టీ మనుగడకు, జనాదరణ కు ఆ పార్టీ కార్యకర్తలే వెన్నెముక. రాజకీయ నాయకులు అంటేనే ఎంతో కొంత ప్రజల్లో పేరున్న వ్యక్తిగా వుంటారు. కానీ, జనసేన అంటే వేరే ఏ పార్టీకి లేని విచిత్ర స్థితి కారణం, పార్టీ అధినేత సాక్షాత్తు సినీ జగత్తులో కోట్ల అభిమాన పాత్రుడు కావటం. అదే మనకు ప్లస్, ఒక విధంగా మైనస్. ఇక్కడ రాజకీయం వేరు, అభిమానం వేరు. ఒక వ్యక్తి మీద అపారమైన ప్రేమను చూపించగలిగే అభిమానం తప్పు కాదు. కానీ ఆ వ్యక్తికి వ్యవస్థ పట్ల ఉన్న, సామాజిక స్పృహ, బాధ్యతలు, ఆయన ఆశయం వెనుక ఆలోచనల పట్ల అదే నమ్మకాన్ని పెంచుకొని నిలబడటం ముఖ్యం. లక్ష్యాలను చేరాలంటే లక్షల అడుగుల సాయం కావాలి, నీడలా, తోడుగా సంకల్పానికి ఆయువు పోయాలి అభిమానం పేరుతో ఆశయాన్ని అడుగు వేయనీయకుండా అడ్డుగోడలా మారి అడ్డు పడకూడదు. అభిమానం అవరోధమై, అడుగడునా అడ్డుపడకుండా ఆశయసాధనకు ఆయుధం అవ్వాలి. కర్తవ్యం తెలుసుకొని కార్యోన్ముఖులై కలిసి నడవండి కదలి రండి సైనికులై.

దశాబ్దాలుగా మూసపోసిన, వారసత్వ రాజకీయాల్లో చీకటిలో చిరు దీపంలా మార్పు కోసం ఆవిర్భవించింది' జనసేన' ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న సమస్య పరిష్కారం అంత సులభం కాదు. ఓటమి పాఠాలను గెలుపుకు మెట్లుగా మార్చుకోవాలి, పార్టీని ఇన్ని సంవత్సరాలు నడపడం ఆషామాషీ వ్యవహారం కాదు. అధికారం లేకపోతే అరగంట కూడా ఉండలేని రాజకీయాల మధ్య సరికొత్త రాజకీయంతో మార్పు దిశగా అధినేత చేస్తున్న ప్రయత్నాన్ని, మనం సైనికులుగా అందించాల్సిన సహకారాన్ని అందిస్తూ పార్టీని బలోపేతం చేయటం లో దృష్టి పెట్టాలి. ఏం జరిగిందో అందరికి తెలుసు. జరిగినదే మాట్లాడుకోవడం వల్ల ఏం ఉపయోగం ఉండదు. పార్టీ ముందుకు వెళ్ళటానికి మనం ఏం చేయాలి. ఇంకా ఇతర పార్టీల గురించి మనకెందుకు మన పార్టీ మన దగ్గర ఉన్న వాళ్ళు ఎంతమంది అందరూ కలిసి వుంటున్నారా గ్రూపులు గా విడిపోయి ఉన్నారా ముందు ఐక్యమత్యం గా ఉండటం ముఖ్యం, అది లేనప్పుడు ఏం మాట్లాడుకున్నా వేస్ట్. విమర్శ చేయాలి దానికి సమయం, సందర్భం ఉండాలి. ఎప్పుడూ జరిగిన విషయాలు జరిగిన దానిని మార్చలేము, జరగాల్సిన, జరుగుతున్న వాటికి అనుగుణంగా మారాలి. మార్చుకోవాలి, యువ నాయకత్వం రావాలి. పార్టీకి ఆర్థికవనరులు సమకూర్చే దిశలో మన వంతు సాయం అందించాలి. నైతిక విలువలతో, నిజాయితీగా సామాన్యుని సామ్రాజ్యం సమ సమాజం కోసం నిత్యం పరితపిస్తూ మార్పును కోరే సంకల్పం నవతరం రాజకీయానికి మేలుకొలుపు జనసేన రాజకీయం అంటేనే నిత్యం



చేయాల్సిన యుద్ధం, అదీ మార్పు కోసం ఆశయాలతో కూడిన యుద్ధం. అలుపెరుగని బాటసారి చేస్తున్న మహాయుద్ధం. ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. ఏ విషయం అయినా మన స్థాయిలో మనం మాట్లాడటం, చర్చించటం బాగానే ఉంటాయి. మోసేవాడికే తెలుస్తుంది కాడి బరువు అని మన పార్టీ స్థాయి అదీ అధినేత స్థాయికి వెళ్లి మాట్లాడటం సమంజసం కాదు. పార్టీని నడిపించే విషయం కానియండి, సంస్థాగత నిర్మాణం ఆయన పరిధిలోనివి. అందరికి పార్టీ కోసం ఏదో చేయాలి అని ఆలోచన ఉన్నవారే కాదని కాదు. టైం పడుతుంది అది అర్థం చేసుకోవాలి. మరి ఒక లక్ష్యం, ఆశయాలు, సిద్ధాంతాలు కోసం తన జీవితాన్ని పణంగా పెట్టి సామాజిక, రాజకీయ మార్పుకోసం వచ్చిన ఆయనకు అన్ని విషయాల పట్ల అవగాహన తోనే ఉన్న అధినేతను అనుసరించాలి. అంతే కాని అనవసరమైన ఆలోచన లతో, అర్థం లేని ఆవేశాలతో మనం చర్చించుకోవటం అప్రస్తుతం.

సమయం ఉంది మన ముందు. ఒక ప్రభుత్వం నిర్ణయాలు, అమలు చేసే విధానాలు ఇవన్నీ గమనిస్తూ, పూర్తి పరిజ్ఞానంతో, కొంచెం పరిపక్వత తో ఆలోచిస్తూ మన కర్తవ్యాన్ని గుర్తిస్తూ అదే సమయంలో పార్టీని బలోపేతం చేసుకుంటూ వెళ్లాలి. నిత్య చైతన్యం నింపుకొని, సంకల్పం వైపు పయనం సాగాలి. మనం వెళుతున్న దారిలో ముళ్ళు, పూలు, రాళ్లు ఉంటాయి . మన చుట్టూ ఉన్న ముళ్ల లాంటి దుష్ట శక్తులను దాటుకుంటూ, ఎదుటి పక్షం వేసే రాళ్ళ ను పట్టుకుంటూ, దాడిని ఎదుర్కొంటూ పూల బాటలో అధినేతను నడిపించాల్సిన బాధ్యత మనదే.

నేటి తరం యువతరమే భావితరాల భవితవ్యం. నవ శకానికి నాంది పలుకుతూ సామాజిక, రాజకీయ మార్పు కోరే నవతరం నాయకుని వెంట నడవటమే యువతరం లక్ష్యం.ఎవరు అడ్డు వచ్చినా, ఏం జరిగినా, అవకాశవాద రాజకీయాలతో గ్రహణం పట్టిన నవ చైతన్య స్ఫూర్తి 'జనసేన'... స్వార్ధపూరిత రాజకీయ గ్రీష్మంలో ఉద్వేగాల, ఆశయాల వసంతం 'జనసేన' పార్టీ.

ఒక్క అడుగు మొదలు.... నూతన శకానికి, ఒక పిలుపు మొదలు.... యువ చైతన్యానికి, కుల, మతాల కుళ్లులేని సమసమాజం 'జనసేన' లక్ష్యం... కారుణ్యం లేని కరుడు కట్టిన దగాకోరు రాజకీయాల నుండి సమస్యకు స్పందించి సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషించే నిరంతర సాధకుడు మన "జనసేనాని"..."మాట ఇచ్చి ఆ మాట మీద నిలబటం దార్శనికత, చెప్పింది చేయగల పారదర్శకత, కోట్ల గుండెలను గెలిచి నిలిచే తాత్వికత, అందరి కోసం పిడికిలి బిగించి, తప్పులు చెప్పే నిబద్ధత" జనసేనాని సొంతం. మార్పు కోసం, సమాజంలో మార్పు కోసం, రాజకీయ ప్రక్షాళన కోసం దారి చూపే దిక్సూచిగా 'జనసేనాని' పాతికేళ్ల ప్రస్థానం జనసేన పార్టీ.

గెలుపు వస్తేనే అధికారం, గెలుపు అంటే డబ్బుతో కూడిన సమాజంలో నిజాయితీ ఉన్న మనుషులు గెలిచి, నిలిచిందెప్పుడు, న్యాయం గెలిచిందెప్పుడు? ఒక నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి మనిషికి, మంచి ఎంచని మనుషులదా? ఓటమిలోనుండి గెలుపు పిలుపుకు బాటలు వేస్తూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎత్తిన జెండా దించకుండా, పట్టుకున్న చేతిని విడువకుండా సాగుదాం. రాజకీయాలు అంటేనే ఎత్తులు పై ఎత్తులు మాటలు చెప్పాలి మాయలు చూపించాలి, మభ్య పెట్టాలి. ఎదుటివాడిని తొక్కి ఎదిగిపోవాలి, అధికారం చేజిక్కించుకోవాలి, కోట్ల రూపాయల స్కాములు చేయాలి. తర తరాలకు తరగని సంపద చేజిక్కించుకోవాలి. కానీ ఇవేమీ తెలియని ముక్కు సూటి మనిషి కేవలం లక్ష్యం.. ఆశయం.. సామాన్యుని కోసం ఆలోచనల్లో.

దేశ జెండా చేత పట్టి, మాట ఇచ్చి మడమ తిప్పని నేటి తరం నాయకుడు, వట్టి మాటలు చెప్పని పట్టుదలే తన సొంతం, రాజకీయ రంగంలో నూతన ఒరవడి చాటుతూ యువత, మహిళ తోడు ఉంటే మార్పు సాధ్యం అంటున్న మన 'జనసేనాని' వెంట నడుద్దాం. అభిమానం పేరుతో ఆశయాన్ని ఆగిపోనీయకూడదు. సమస్యలు గుర్తించి సామాన్యుని గుండెల్లో గూడుకట్టుకున్న దిగులును అక్కడి సమస్యలను వెలికి తీసి ఆశయాన్ని బ్రతికించే ఆయువులై సమరానికి సై అంటూ పోరాడే సైనికులై కదులుదాం. అభిమానం ఆశయానికి ఆసరా అవ్వాలి. బిగిసిన పిడికిలి బలాన్ని ఇవ్వాలి. ఎగిసిన గుండెల విశ్వాసం ఎదురొడ్డి పోరాడాలి. మనవంతు సహకారంతో సహభాగం అవ్వాలి. సమస్య ఎక్కడుంటే జనసేన అక్కడ ఉంటుంది అనే నమ్మకాన్ని కలిగిచటం అత్యవసరం. సమస్యకి స్పందించి ప్రశ్నించే తత్వం, సమస్య పరిష్కారానికి పోరాడేతత్వం సాటి మనిషి పట్ల చూపించే మానవత్వం అధినేత అడుగుల్లో నడిచే నిజ సైనికులుగా నిరూపించటమే కాదు. సమస్య ఎక్కడుంటే జనసేన అక్కడ ఉంటుందని ఆ భరోసా అందించాల్సిన అవసరంతో పాటు అందరికీ తెలిసేలా చేయటం మన ముందున్న అత్యవసరం.

అధికారమే పరమావధి కాదు, సామాన్యుని సమస్యల పరిష్కారం అన్వేషించి సామాజిక, రాజకీయ అసమానతలను తొలగించే సమన్యాయం కోరుతూ ఏడు సిద్ధాంతాలు ఏర్పరుచుకుంది. రంగులు పూసుకున్న రాజకీయాలు నమ్మించి వంచన చేస్తుంటే వంచన పంచన నలిగే సామాన్యుని కోసం అంచనాలకు అందని సంచలన నిర్ణయాలు తీసుకొని కంచెలా అండగా నిలిచి పోరాటం చేస్తూనే ఉంది.

సామాన్యుని భవిష్యత్తు కోసం నిర్ణయించబడిన సిద్ధాంతాలు :

1. కులాలను కలిపే ఆలోచనా విధానం
2. మతాల ప్రస్తావన లేని రాజకీయం
3. భాషలను గౌరవించే సాంప్రదాయం
4. సంస్కృతులను కాపాడే సమాజం
5. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం
6. అవినీతిపై రాజీలేని పోరాటం
7. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం

అలాగే ఈ మధ్య కాలంలో భాషను బ్రతికించే, నదులను రక్షించే ప్రక్రియలో భాగంగా " మన నుడి - మన నది" కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. మన పిల్లల కోసం, మన భవిష్యత్తు కోసం ఈ 7 సిద్ధాంతాలు మనకు రక్షణ కవచం లాంటివి. వీటిని అనుసరిద్దాం. భవిష్యత్తును అందిద్దాం. ఒక అడుగు ముందుకు వేస్తే నీతో పాటు లక్ష అడుగులు ముందుకు కదులుతాయి. అపుడు మనం కోరుకున్న భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం. రా కదలిరా..

పార్టీ ఆవిర్భావం గురించి అధినేత చెప్పినట్లు "Janasena Party it was for National Service, Not for Personal recognition , not for Power but for CHANGE. Change in Society" మార్పు కోసం ప్రయత్నిస్తూ మరో తరం జవాబుదారీ తనంతో కూడిన రాజకీయ వ్యవస్థ కోసం మన వంతు బాధ్యత తో కూడిన సహకారం అందిద్దాం...

By
VIRAGO - FEMALE WARRIOR
ట్విట్టర్ ఐడి : @MMR278_JSP

## గండికోట రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

( మొదటి పేజీ తరువాయి )

భయభ్రాంతులకు చేయడం ఇక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుంది. గండికోట రిజర్వాయర్ ఫేస్-2లో 23 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం పెంచే పనులకు నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాత మొదలుపెట్టాలని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు డిమాండ్ చేశారు. 16 ముంపు గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయించడం దురదృష్టకరం. సీఎం సొంత జిల్లాలో నిర్వాసితులకు సరైన పరిహారం చెల్లించకుండా పునరావాసం కల్పించకుండా ఖాళీ చేయించడం అత్యంత బాధాకరం అన్నారు. గండికోట ముంపు గ్రామాల భూ సేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస హక్కు 2013 చట్టం(30) సెక్షన్ 107,108 ప్రకారం నష్టపోయిన కుటుంబాలకు ఎక్కువ ఉపకారం, మెరుగైన పునరావాసం పొందే విధంగా చట్టాలను చేయడానికి రాష్ట్ర శాసనసభకు అధికారంఉంది. కానీ సీఎం జగన్ రెడ్డి ఎందుకు చేయట్లేదు? నాడు తెలుగుదేశం ప్రభుత్వం 2017 లో వైసీపీ కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మరో నేత ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బాధితులకు అండగా రోడ్డెక్కినారు. ఈనాడు అధికారం వచ్చిన తర్వాత వైసీపీ నేతలు తమ బాధ్యతలు నెరవేర్చకుండానే నిర్వాసితులపైపోలీసు బలగాలనుప్రయోగించడం సిగ్గుచేటు. గండికోట తాళ్ల పొద్దుటూరు గ్రామంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పర్యావరణవేత్త శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు రెండు రోజులు నిరసన దీక్షలో పాల్గొని నిర్వాసితులకు మద్దతుగా నిలిచారు. భూసేకరణ చట్టం 2013 నిర్వాసితులకు సత్వర న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఆయన హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు విచారణ ఈ నెల 25వ తారీకు వాయిదా పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరిచి సత్వరమే బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నాము అని జనసేన పార్టీ తరుపున కోరుతున్నారు.

వన్నెంరెడ్డి సతీష్ కుమార్
janasenasateesh5@gmail.com
మాజీ రాష్ట్ర బూత్ కమిటీ సమన్వయకర్త

## లావేరు మండలంలో జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన జనసేన నాయకురాలు శ్రీ కాంతి శ్రీ గారు



ఎచ్చెర్ల ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం లావేరు మండలంలో శ్రీమతి క్రాంతి శ్రీ గారు మండలం స్థాయి జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామం నుండి పెద్ద ఎత్తున జనసైనికులు ,మరియు నాయకులు కార్యకర్తలు వచ్చి, గ్రామ స్థాయి పార్టీ బలోపేతం మరియు వివిధ కార్యాచరణ ఏవిధంగా ముందుకు వెళ్లాలో సందేశాన్ని తెలియజేసారు. అలాగే కొన్ని కొత్త విషయాలు తెలుసుకొని స్థానిక సంస్థలు ఎన్నికల పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియ జేశారు. కాంతి శ్రీ గారు మాట్లాడుతూ సమస్య ఏది ఉన్న ముందుగా గుర్తొచ్చే పార్టీ జనసేన పార్టీ అనే విధంగా ప్రజలలో ముద్ర వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.

## కనకదుర్గమ్మ గుడిలో శానిటరీ కాంట్రాక్టర్ నామినేషన్ పద్దతిలో జరపాలని వినతిపత్రం అందజేసిన జనసేన నాయకులు పోతిన మహేష్



విజయవాడ ( జనస్వరం ) : గొల్లపూడిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ స్పెషల్ కమిషనర్ శ్రీ అర్జున్ రావు ఐఏఎస్ గారిని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ ఈ రోజు వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మహేష్ కమిషనర్ గారితో మాట్లాడుతూ విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో 4 కోట్ల రూపాయల విలువైన శానిటరీ కాంట్రాక్టర్ నామినేషన్ పద్ధతిలో ఇవ్వడం కాకుండా ఈ టెండర్ ద్వారా పారదర్శకంగా టెండర్లు కేటాయించాలని గత కమిషనర్ గారి ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తూ ఈవో సురేష్ బాబు టెండర్లు పిలవకుండా నామినేషన్ పద్ధతిపై ఇవ్వడంపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అమ్మవారి గుడిలో వెండి విగ్రహాలు మాయంపై ప్రత్యేక దృష్టి సారించి అమ్మవారి భక్తుల మనోభావాలను కాపాడాలని, బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్న సురేష్ పై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో పిళ్ళ.శ్రీనివాస్, బొమ్మ రాంబాబు, అమీర్ భాషా పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గారిపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు చేసిన వారిపై ఫిర్యాదు

( మొదటి పేజీ తరువాయి )

చేయడం జరిగింది. ఇలాంటి చీడ పురుగుల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్పి గారిని కోరారు. వారు సానుకూలంగా స్పందించారు. జనసేన నాయకుడు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి పై సామాజిక మాధ్యమాలలో అసభ్యకరంగా వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకొని పోస్టులు పెడుతూ, పవన్ కళ్యాణ్ గారి ఫోటోలను మార్ఫింగ్ చేసి విస్తృతంగా ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలుమార్లు పోలీసు అధికారులను విన్నవించినా స్పందన కరువు అయిందని అన్నారు. పోలీసులు కూడా అన్ని పార్టీల వారిని సమానంగా చూస్తూ తగిన పరిష్కారం చేయాలని, ఒక పార్టీ కోసం కొమ్ము కాయడం సరి కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు చంద్రశేఖర్, మహేందర్ దేవేంద్ర కుమార్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ లో మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించిన స్థలాన్ని భూ కబ్జాదారుల నుండి కాపాడేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరాటం



తెలంగాణ ( జనస్వరం ) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల కు కేటాయించిన స్థలాన్ని భూ కబ్జాదారుల నుండి కాపాడేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోరాటంనిర్వహించనున్నట్లుజనసేనపార్టీనాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి భూ కబ్జాదారులు పై చర్యలు తీసుకుంటామని కబ్జాదారులు ఎంతటివారైనా కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చి వారం రోజులలో సర్వే నిర్వహించి కళాశాలకు స్థలం కేటాయించాలని ఆదేశించి రోజులు గడుస్తున్నా ఆ దిశగా ప్రయత్నాలు జరగకపోవడం వెనక అధికార పార్టీ హస్తం ఉందని సంకేతాలు అందుతున్నాయని తెలిపారు. అధికార పార్టీ కౌన్సిలర్లు కళాశాల పరిసర ప్రాంతాలలో లే అవుట్ చేసి ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారని ఈ విషయం స్థానిక ఎమ్మెల్యేకు తెలవదా అని ప్రశ్నించారు. అధికార పార్టీ ఆగడాలను కథనాలు గా వస్తున్న సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే అక్కడకు వెళ్లి అవినీతిని సహించని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఇంతవరకు ఎంతమంది భూ కబ్జాదారులు పై చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కళాశాల కేటాయించిన ఐదు ఎకరాల 11 గుంటల భూమిని కాపాడేందుకు జనసేన సిద్ధంగా ఉందనిఅందుకుదీక్షలుచేపట్టనున్నట్లుతెలిపారు.

## సమస్యలను పరిష్కరించమని ఎంపిడిఓ గారికి వినతి పత్రం ఇచ్చిన ఆముదాలవలస ఇంచార్జ్ రామ్మోహన్



శ్రీకాకుళం ( జనస్వరం ) : ఆమదాలవలస నియోజకవర్గం జి. కే. వలస గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్త అయిన శిమ్మ. గణేష్ గారిని వైసీపీ పార్టీ వాళ్ళు వాళ్ళ ఇంటి ముందు కాలువ ఎత్తు చేసి ఉద్దేశపూరకం గా ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాన్ని ఎంపిడిఓ గారి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ సమస్య ఏది ఉన్న ముందుగా గుర్తొచ్చే పార్టీ జనసేన పార్టీ అనే విధంగా ప్రజలలో ముద్ర వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. అలాగే పార్టీ బలోపేతం గురించి పార్టీ సిద్ధాంతాల గురించి, పవన్ కళ్యాణ్ గారి ఆశయాల గురించి సూచనలు సలహాలు తెలియజేసారు. జనసేన పార్టీ వారసత్వ రాజకీయాలు, దోపిడి రాజ్యాన్ని చేసే పార్టీలా కాకుండా యువతకు పాతికేళ్ళ భవిష్యత్తుని ఇచ్చే పార్టీగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, అప్పలనాయుడు, ధర్మ, సాయి పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మనుక్రాంత్



నెల్లూరు ( జనస్వరం ) : అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను మరియు దళారీ చేతుల్లో ధగా కి గురవుతున్న రైతులను నష్టపోయిన కౌలు రైతుల ను కలిసి చెన్నారెడ్డి_ మనుక్రాంత్ గారు పరామర్శించారు. నెల్లూరు రూరల్ కలివెలపాళెంలో కలెక్టర్ గారు ఎన్ని చర్యలు తీసుకున్నా కూడా రైతులకు న్యాయం జరగలేదు. కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పాలి. పుట్టు కు 7,000 నుంచి 8 వేల రూపాయలు కూడా అందలేదు అని రైతులు వాపోతున్నారు. ఈ కారు రైతులు దారుణంగా నష్టపోయారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని మనుక్రాంత్ గారు అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు కౌలుదారులకు నష్టపరిహారం చెల్లించాలని మనుక్రాంత్ గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నారెడ్డి మనుక్రాంత్ గారు, గునుకుల కిషోర్, డాక్టర్ అజయ్, చప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, కోట బాలాజీ, తిరుపతి బాలాజీ, షాజహాన్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా వావిలాల చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి. అక్కడ వస్త్రాలలో మన నేత కళాకారుల నైపుణ్యం ఉట్టిపడుతుంది. ఆ వస్త్రాలను ఈ రోజు పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ మహేంద్ర రెడ్డి గారు అధ్యక్షులు వారికి అందచేశారు. ఈ వస్త్రాల విశిష్టత తెలిసిన అధ్యక్షులు వారు వాటిని ఎంతో ఇష్టంతో స్వీకరించారు.



## ప్రజలను అప్రమత్తత చేయలేకపోవడం జలవనరుల శాఖ ఘోర వైఫల్యం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

( మొదటి పేజీ తరువాయి )

నేడు ఏర్పడిన అతివృష్టి కూడా అంతే దరిద్రమన్నారు. జలాలను ఎలా వినియోగించుకోవాలనే కనీస అవగాహన లేక నేడు జిల్లాలో వరద ముంపుకు గురయ్యి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఒక్కసారిగా లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రం పాల్జేస్తూ నీటిముంపుకి గురయ్యే ప్రాంతాలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయకపోవడం, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించకపోవడం తీవ్ర వైఫల్యమన్నారు. వెంకటేశ్వరపురంలో నీట మునిగిన ఇళ్లను చూస్తుంటే హృదయవిధారకరంగా ఉందన్నారు. ఇప్పటికే కరోనా కారణంగా ఆర్థికంగా చితికిపోయి, ఇప్పుడు మరలా ఈ వరద వల్ల తీవ్రంగా నష్టపోయిన ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అతివృష్టిలో పెన్నా నదిని డ్రోన్ షాట్లు తీసి ప్రచారం చేసుకోవడం సిగ్గు మాలిన చర్యఅని అన్నారు. అతివృష్టిలో పెన్నా నదిని డ్రోన్ షాట్లు తీసి ప్రచారం చేసుకోవడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాకు మురళి రెడ్డి, షేక్ ఆలియా, శ్రీకాంత్ యాదవ్, కుక్కా ప్రభాకర్, మోషు, హేమంత్, హరీష్ రెడ్డి, మస్తూర్, నాగరాజు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి ఇంచార్జ్ సందీప్ పంచకర్ల ఆధ్వర్యంలో యువత, మహిళలు జనసేన పార్టీలోకి చేరికలు



భీమిలి ( జనస్వరం ) : రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీలోకి చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలకు విసుగు చెందిన వారంతా ప్రత్యామ్నాయంగా జనసేన పార్టీ వైపు చూస్తున్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై యువత, మహిళలు పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు పోటీ పడుతున్నారు. స్థానిక నాయకుల సమక్షంలో పార్టీ కండువా కప్పుకుంటున్నారు. శనివారం విశాఖపట్నం జిల్లా భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తగరపువలసలో భారీ సంఖ్యలో యువత మహిళలు జనసేన పార్టీలో చేరారు. నియోజకవర్గం ఇంఛార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల వారందరికీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జనసేనాని నాయకత్వంలోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమన్న నమ్మకాన్ని పార్టీలో చేరిన మహిళలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ పంచకర్ల మాట్లాడుతూ.. మహిళా సాధికారిత, రేపటి తరం యువ భవిష్యత్తు కోసం జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

## ముంపునకు గురైన వరి పొలాలను సందర్శించిన ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్



కర్నూలు ( జనస్వరం ) :నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకున్న ప్రస్తుత పరిస్థితులలో పెన్నా నదికి ఎంత వరద రాబోతుందో, పది రోజుల ముందుగా తెలుసుకునే పరిస్థితి ఉన్నది. రాబోయే వరదను ముందుగా అంచనా వేసి నష్ట నివారణ చర్యలను తీసుకొనవలసిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న కారణంగా, నియోజకవర్గంలోని రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట సమస్తం, నీటిలో మునిగి రైతుకు కన్నీళ్లే మిగిల్చింది. నియోజకవర్గంలో పెన్నా నది పరివాహక ప్రాంతాలైన అనంతసాగరం, సంగం, చేజర్ల మండలాలలో వరి, వేరుశనగ, పత్తి మరియు ఆక్వా రైతులు వరద కారణంగా పూర్తిగా నష్టపోవడం జరిగింది. ప్రభుత్వానికి రైతుల పట్ల ఏ మాత్రమైనా చిత్తశుద్ధి ఉంటే, వెంటనే సర్వే జరిపి, నష్టపోయిన రైతాంగానికి పంటను బట్టి, ఎకరానికి పాతిక వేల నుండి 50 వేల రూపాయల వరకు నష్టపరిహారం చెల్లించవలసినదిగా, జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.

## ఏలూరులో పెట్రోలు, డీజిల్ పెంపు ధరపై నిరసన కార్యక్రమం చేపట్టిన జనసైనికులు



ఏలూరు ( జనస్వరం ) : పెట్రోల్, డీజిల్, నేచురల్ గ్యాస్ లాంటి ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెంచిన పన్నులు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఏలూరులో జనసేన పార్టీ రోడ్డెక్కింది. స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ లో జనసేన పార్టీ ఏలూరు ఇంఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ధర్నాకు దిగింది. రోడ్డుపై ద్విచక్రవాహనాలు తోసుకుంటూ జనసైనికులు నిరసన తెలిపారు. భారీగా వేసిన పన్నులతో ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరిచిందని ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు ఆరోపించారు. పక్క రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ప్రభుత్వం లీటరుకు రూ. 4 మేర అదనంగా పన్ను వసూలు చేస్తోందన్నారు. కరోనా దెబ్బకి ఉపాధి కోల్పోయిన మధ్య తరగతి, దిగువ మధ్య తరగతికి ప్రభుత్వ చర్యలు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారయ్యాయన్నారు. మోటారు సైకిళ్ల మీద చిరు వ్యాపారాలు చేసుకునే వారు, ఆటో వాలాలను మరింత ఇబ్బందుల్లోకి నెట్టిందన్నారు. సామాన్యుడిపైనా పన్నుల భారం పరోక్షంగా తీవ్ర స్థాయిలో ఉందన్నారు. సంక్షేమం ముసుగులో ప్రభుత్వం రూ. 10 జేబులో పెట్టి రూ. 100 తిరిగి లాక్కుంటోందని మండిపడ్డారు. ఇంధనంపై రోడ్ ట్యాక్స్ పేరిట వసూలు చేయడం వైసీపీ పాలనకు అద్దం పడుతోందన్నారు. పెంచిన ట్యాక్స్ వెంటనే తగ్గించాలని రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ట్యాక్స్ వేసినప్పుడు గగ్గోలుపెట్టిన మీరు ఇప్పుడేం చేశారని నిలదీశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒకలా అయితే ఇపుడు అమలు చేస్తున్న విధానం బాగాలేదని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సంక్షేమ పథకాలు సామాన్యునికి అందేలా చేయాలన్నారు.

## అమరావతి రైతులకు అండగా జనసేన పార్టీ తరుపున హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన టి. శివ శంకరరావు గారు

( మొదటి పేజీ తరువాయి )

న్యాయ సమీక్షను నిలువరించలేరు. సమూహాల స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు అమరావతి అంశం వేదిక కావడం దురదృష్టకరం. ప్రస్తుత ప్రభుత్వం పౌర సమాజం, ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులను సంప్రదించకుండా మూడు రాజధానుల ఏక పక్ష నిర్ణయాన్ని తీసుకుంది. తద్వారా ప్రాంతీయ విబేధాలు సృష్టించింది. దీనిని కట్టడి చేయకపోతే ప్రత్యేక రాష్ట్రం/ ప్రాంతాల వేర్పాటువాద ఉద్యమానికి దారీ తీస్తుంది అని అఫిడవిట్ లో జనసేన పార్టీ స్పష్టం చేసింది. మొదటి నుంచి అమరావతి రైతులకు అండగా ఉండేది జనసేన పార్టీ మాత్రమే అని జనసేన నాయకులు, ప్రజలు విశ్వసిస్తున్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరిన కంటికాపల్లి జనసైనికులు, పరిష్కరించిన అధికారులు.



విజయనగరం (జనస్వరం) : విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం కంటికాపల్లి గ్రామంలో తాగునీటి సమస్య గత సంవత్సరంగా ఏర్పడింది. దీని పై ఆ గ్రామ జనసేన ఎంపీటీసీ అభ్యర్థి శ్రీ తూరుబిల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆ గ్రామ ప్రజలతో కలిసి స్థానిక మండల ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఇందులో భాగంగా విజయ్ మాట్లాడుతూ గత ఏడాది కాలంగా తాగు నీటి సమస్య ఉంది అని, పలు సార్లు అధికారులకి వినతిపత్రం అందించామని అయినా పరిష్కారం కాకపోవటంతో మళ్ళీ వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఇకనైనా వెంటనే గ్రామంలో అనధికార పంపు కనెక్షన్ లు ఎక్కువగా ఉన్నాయని, వాటి వల్లనే తాగునీటి సమస్య ఎక్కువ అయినది అని కావున వెంటనే ఆ అక్రమ కనెక్షన్ లు తొలగించి, ప్రజలందరికి తాగు నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో అనధికారంగా నీటి కొళాయి కనెక్షన్లను గుర్తించి, తొలగించడం జరిగింది. గ్రామంలో ఇక నుంచి ఎవరైనా అనధికారికంగా నీటి కనెక్షన్లు ఉన్నట్లు ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. సమస్యకు పరిష్కారం దిశగా పోరాడిన జనసైనికులని గ్రామస్తులు అభినందించారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న జనసైనికునికి రూ. 50 వేల సహాయం చేసిన NRI పిట్టా మూర్తిగారు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ పట్నం జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం రూరల్ అధ్యక్షుడు చిరంజీవి యువత జాజుల రమణ బాబు గారికి అనారోగ్యం కారణంగా కిడ్నీ మరియు కరోనా వ్యాధితో 20 రోజులుగా బాధపడుతున్నాడు. వైజాగ్ అరిలోవ అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసైనికులు వారి కుటుంబానికి జనసేన నాయకులు NRI పిట్టా మూర్తి గారు 50వేలు ఆర్థిక సహాయం చేసారు. గతంలో కూడా పిట్టా మూర్తి గారు తౌర్రి ప్రసాద్ కి కూడా 20 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆయనకి ఆరోగ్యం ఇప్పుడు మెరుగుపడింది. అనునిత్యం కష్టాల్లో ఉన్న వారికి ఆయనకి తగినంత లో సహాయం చేస్తున్న మన NRI పిట్టా మూర్తి గారికి నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విశాఖలో టీమ్ JCF ఆధ్వర్యంలో 50 మంది భవన నిర్మాణ కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



విశాఖ పట్నం ( జనస్వరం ) : కళ్యాణ్ గారి స్ఫూర్తి తో జనసేన పార్టీ సిద్ధాంతాలు లో ఒకటి ఆయన ప్రతి పేద వాడికి న్యాయమైన నిత్యావసర సరుకులు అందాలి అనే భాగం లో ఈరోజు 50 నిరుపేద భవన నిర్మాణ కార్మికుల కి టీం JCF వారు రెండు వారాలకి సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కరోనా విపత్కర సమయంలో భవన నిర్మాణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి రావడంతో వారికి తగిన సహాయం చేశాను అని అన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను పట్టించుకొని వారికి తగిన సదుపాయాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, మనోహర్, పరమేష్, మహీంద్ర, శివ, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు 5 నియోజకవర్గాలలో ముందస్తు కార్యక్రమం

పార్టీలో నిబద్దతతో చురుకుగా పనిచేస్తున్న కార్యకర్తలను ప్రోత్సహించడానికి క్రియాశీలక సభ్యులను గుర్తించాలని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీని ఆదేశించారు. ఇందులో భాగంగా గురువారం నాడు రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు టెలీకాన్ఫరెన్సులో పాల్గొన్నారు. క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి తమ అభిప్రాయాలు, సూచనలు అందచేశారు. సాధారణ సభ్యత్వం యధావిధిగా కొనసాగుతుంది. తొలుత పైలట్ ప్రాజెక్ట్ గా ఈ కార్యక్రమాన్ని అయిదు అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించి, అక్కడి అనుభవాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని కమిటీ చేసిన సూచనలను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆమోదించారు. పైలట్ ప్రాజెక్ట్ ను ఇచ్చాపురం, రాజోలు, మంగళగిరి, నెల్లూరు రూరల్,అనంతపురం నియోజకవర్గాలలో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 26 న ప్రారంభించి పది రోజులలో పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. క్రియాశీలక సభ్యులకు ఇన్సూరెన్సును కూడా వర్తింప చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ పరిపాలన విభాగాన్ని ఆదేశించారు. జరిగిన కాల్ కాన్సరెన్స్ కు పి.ఏ.సి.చైర్మన్ శ్రీనాదెండ్ల మనోహర్ గారు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శులు శ్రీ తోట చంద్రశేఖర్ గారు, శ్రీ టి.శివశంకర్ గారు, బొలిశెట్టి సత్య గారు, పార్టీ ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షకులు శ్రీ రత్నం గారు ఇతర పి.ఏ.సి. సభ్యులు పాల్గొన్నారు.

### రథం నిర్మాణంలో అగ్నికుల క్షత్రియులకు ప్రాధాన్యత ఇవ్వాలి

అంతర్వేది లక్ష్మీనారసింహుని ఆలయానికి నూతన రథం నిర్మించి ఇవ్వటానికి సన్నాహాలు చేస్తున్న ప్రభుత్వం ఆలయ సంప్రదాయాలు, స్థానికుల మనోభావాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను. అంతర్వేది లక్ష్మీ నారసింహుడిని అగ్ని కులక్షత్రీయులు తమ కుల దైవంగా పూజిస్తుంటారు. ఈ ఆలయాన్ని అగ్నికుల క్షత్రియుడైన కొపనాతి కృష్ణమ్మ గారు నిర్మించిన సంగతి యావన్మందికి విదితమే. తొలి రథం కూడా కృష్ణమ్మ రూపొందించినదే. శిథిలావస్థకు చేరిన ఆ రథం స్థానంలో ఇటీవల అగ్నికి ఆహుతి అయిన రథం కూడా స్థానిక అగ్నికుల క్షత్రియులు తయారుచేసినదే. అయితే ఇప్పుడు కొత్త రథం నిర్మాణంలో తమకు ప్రాధాన్యత లేకపోవడంపై అగ్నికుల క్షత్రియ సంఘం వారు ఆవేదన చెందుతూ నాకు ఒక లేఖ రాశారు. లేఖలో వారు పేర్కొన్న అంశాలు సహేతుకంగా వున్నాయి. రథం రూపకల్పన కమిటీలో అగ్నికుల క్షత్రీయలకు ప్రాతినిధ్యం లేకపోవడం శోచనీయం. అదే విధంగా ఈ రథం తయారీని వేరే రాష్ట్రంలోనివారికి అప్పగించారని, అయితే అంతకన్నా తక్కువ మొత్తానికే రథాన్ని రూపొందించగలిగిన వారు తమలో వున్నారని, అందువల్ల ఆ బాధ్యతలు తమకే అప్పగించాలని వారు కోరుతున్నారు. అందువల్ల వారి ప్రతిపాదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఆలయ సంప్రదాయాలు, ఆలయంతో ముడిపడి వున్నవారి మనోభావాలను దృష్టిలో ఉంచుకుని అగ్నికుల క్షత్రీయ సంఘంతో చర్చించి వారి ఇలవేల్పైన లక్ష్మీనారసింహునికి సంబంధించిన నూతన రథం రూపకల్పనలో వారిని భాగస్వామ్యుల్ని చేయవలసిన భాధ్యత ప్రభుత్వంపై వుంది. ఎందుకంటే రథోత్సవం నాడు తొలి కొబ్బరికాయ కొట్టి రథాన్ని లాగేది అగ్నికుల క్షత్రియులు అయినందున వారి మనోభావాలను గౌరవించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

### వైసీపీ అధికార దుర్వినియోగాన్ని ప్రజలు గమనిస్తున్నారు

* జనసేన నేతలు, శ్రేణులపై దాడులకు పాల్పడుతున్నారు.

* ప్రశ్నించే వారిని అణచి వేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

పుణ్యక్షేత్రాలలో వరుస దాడులు.. ప్రశ్నించే వారిని అణిచివేయడం... నిరసన తెలిపితే నిర్బంధించడం వంటి చర్యలు రాష్ట్రంలో అరాచక పాలనకు అద్దం పడుతున్నాయని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకే భారతీయ జనతా పార్టీతో కలిసి జనసేన పార్టీ క్షేత్రస్థాయి పోరాటానికి సిద్ధమవుతోందని, తెలిపారు. విజయ దశమి నుంచే రాష్ట్రవ్యాప్తంగా సంయుక్త కార్యక్రమాలు, చేపట్టేలా కార్యచరణ సిద్ధమవుతుందని చెప్పారు. జనసేన పార్టీ బలోపేతం - దేశాభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర అనే అంశంపై చెన్నై ఐటీ టీం సభ్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో వెబినార్ ద్వారా వివిధ అంశాలపై చర్చించారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, నెల్లూరు. పార్లమెంట్ ఇంఛార్జ్ శ్రీ చెన్నారెడ్డి మనుక్రాంత రెడ్డి ఈ వెబినార్ కు నేతృత్వం వహించారు.

ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన సాగిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా పోటీలో నిలబడినవారిపై బెదిరింపులు, దాడులకు పాల్పడి హింసాత్మక వాతావరణాన్ని సృష్టించింది. అనంతపురం జిల్లాలో పోలీసుల సాక్షిగానే జనసేన నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. వైసీపీ అధికార దుర్వినియోగాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. ఇప్పుడిప్పుడే వైసీపీ పట్ల ప్రజల ఆలోచన విధానంలో కూడా మార్పు మొదలైంది. త్వరలోనే ఆ పార్టీకి ఖచ్చితంగా బుద్ధి చెబుతారు.

2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజమండ్రి దగ్గర ధవళేశ్వరం వద్ద శ్రీ పవన్ కళ్యాణ్ గారు కవాతు చేస్తే దాదాపు 5 లక్షల మంది వరకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, జన సైనికులకు కృతజ్ఞతలు తెలియ చేద్దాం అనుకునే లోపే... తిత్లీ తుఫాన్ తో శ్రీకాకుళం జిల్లా అతలాకుతలం అయిపోయింది. అప్పటికప్పుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీకాకుళం బయలుదేరి వెళ్లారు. విద్యుత్ లేకపోయినా ఒక చిన్న ఫంక్షన్ హాల్లో ఆరు రోజులపాటు అక్కడే బస చేసి బాధితులను పరామర్శించి వారిలో ధైర్యం నింపారు. అలాగే అమరావతిలో రైతులు, మహిళలు రోడ్డెక్కితే పోలీసుల ఇనుప కంచెలు దాటుకుంటూ వారి కష్టాలు వినడానికి వెళ్లారు. ప్రజా సమస్యల పట్ల శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఉన్న నిబద్ధత అది. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన ఎంత దూరమైన వెళ్లారు. అంతే తప్ప రాజకీయ లబ్ది కోసం మిగతా పార్టీల్లా వెంటనే విమర్శలు చేయరు. నిజంగా ప్రభుత్వం తప్పు చేస్తే దానిపై అనేక వర్గాల నుంచి సమాచారం తెప్పించుకొని మాట్లాడతారు. అలాగే సమస్యకు పరిష్కార మార్గాన్ని కూడా చూపిస్తారు. అధికారంలోకి రావాలంటే తప్పకుండా పాదయాత్ర చేయాలనే కాన్సెప్ట్ ను శ్రీ పవన్ కళ్యాణ్ గారు విశ్వసించరు. పాదయాత్ర చేస్తే కష్టాలు తీరుతాయని ప్రజలు నమ్మితే పాదయాత్రకు వెనుకాడరు.

డబ్బుమయంగా మారిపోయిన రాజకీయాలను ప్రక్షాళన చేయాలనే ఆకాంక్షతో ప్రతి నెల మీ జీతం నుంచి కొంత మొత్తం పార్టీకి విరాళంగా పంపిస్తున్నారు. మీ ఆకాంక్షను పార్టీ ఖచ్చితంగా నెరవేరుస్తుంది. జనసేన పార్టీ ఇప్పుడు ఏ సిద్ధాంతాలకైతే కట్టుబడి ఉందో అవే సిద్దాంతాల కోసం తుది వరకు పోరాటం చేస్తుంది. పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా దానికి ఐటీ నిపుణులు అండదండగా నిలుస్తున్నారు. కేవలం శ్రీ పవన్ కళ్యాణ్ గారి మీద అభిమానంతో ఉద్యోగాలను పక్కన పెట్టీ సార్వత్రిక ఎన్నికల్లో డోర్ టూ డోర్ ప్రచారం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, అధ్యక్షుల వారి భావజాలం ప్రతి సామాన్యుడికి చేరువ చేసేలా రూపొందించిన తరంగం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం డొక్క సీతమ్మ ఆహార శిబిరాలను ఏర్పాటు చేశారు. కరోనా బాధితుల కోసం ఆక్సిజన్ సిలిండర్లను అందజేసి ప్రాణాలను కాపాడారు.

పార్టీ కోసం నిస్వార్థంగా పని చేయడానికి దాదాపు 8 వేల నుంచి 10 వల మంది వరకు ఐటి నిపుణులు సిద్ధంగా ఉన్నారు. వారు పార్టీ కోసం ఎంత సమయం కేటాయించగలరు, ఏ నియోజకవర్గంలో పనిచేయగలరనే సమాచారం త్వరలోనే తీసుకుంటాం. కరోనా పరిస్థితులు అదుపులోకి వచ్చాక మంగళగిరి పార్టీ కార్యాలయంలో రెండు రోజుల పాటు ఐటీ నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తాం. ప్రస్తుతం పార్టీ బలోపేతంపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు దృష్టి సారించారు. అందులో భాగంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకొని పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయడం, ప్రతి కార్యాలయంలో అవసరమైన సిబ్బందితోపాటు సోషల్ మీడియా ఇంఛార్జులను నియమించడం, కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఇవి నడిచేలా వ్యవస్థను రూపొందించడం తదితర అంశాలపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు త్వరలో ఒక ప్రకటన చేస్తారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఐటి టీమ్ ను ఏర్పాటు చేసి స్థానిక నాయకులతో కలిసి పని చేసేలా ప్రణాళికలు తయారు చేస్తున్నాం. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుంది" అన్నారు. పీఏసీ సభ్యులు శ్రీ చెన్నారెడ్డి మనుక్రాంత రెడ్డి మాట్లాడుతూ "జనసేన పార్టీకి ఉన్న సమర్థమైన ఐటీ టీమ్ ఏ పొలిటికల్ పార్టీకి లేదు. జన తరంగం లాంటి కార్యక్రమం ఇప్పటి వరకు దేశంలో ఏ రాజకీయ పార్టీ చేపట్టలేదు. రాజకీయాల్లో మార్పు శ్రీ పవన్ కళ్యాణ్ గారితోనే సాధ్యమని నమ్మిన లక్షలాది మంది యువతలో నేను ఒకడిని. ఆయన నాయకత్వంలో పని చేయడాన్ని ఓ గౌరవంగా భావిస్తున్నాను" అన్నారు. ఈ వెబినార్ లో శ్రీ జగదీష్ బాబు, శ్రీ కిరణ్ కుమార్, శ్రీ సురేష్, శ్రీ సతీష్ నాయుడు, శ్రీ శివ శంకర్, శ్రీమతి ధనలక్ష్మీ, శ్రీమతి వరలక్ష్మి తదితరులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.

## జనసైనిక్ పంచ్

### యువర్స్ సత్య ( జనసైనికుడు )

» స్వేచ్ఛా స్వాతంత్రాలను అమ్మేసుకుంటున్న ప్రజలు, యధేచ్ఛగా వారిని దోచుకుంటున్న అవినీతి నాయకులు, ఇవే నేటి రాజకీయాలు..!!

» అమ్ముకోడానికి దేవాలయాల ఆస్తులు కావాలి, పాటించడానికి అవి పెట్టిన ఆచారాలు, సంప్రదాయాలు మాత్రం వద్దు..!!

» ఓట్లేయించుకుని గెలిచిన వాడు అధికారాన్ని అనుభవిస్తాడు, ఓట్లేసిన వాళ్ళు వాడి అహంకారాన్ని, దాష్టీకాన్ని అనుభవిస్తారు..!!

### పాట ఆత్మను ఆవాహవ చేసుకున్న మధుర గాయకులు శ్రీ ఎస్పీ బాలు గారు

అమృతం గొంతు నిండా నింపుకున్న స్వరం శ్రీ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారిది. ఏ భాషలోనైనా ఏ తరహా గీతాన్నైనా అలవోకగా గానం చేసి సంగీతప్రియులను ఉర్రూతలూగించారు. సినీ సంగీత ప్రపంచంలో ధృవ తారలా నిలిచిన శ్రీ బాలు గారు తుదిశ్వాస విడిచారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. గత కొద్ది వారాలుగా చికిత్స పొందుతున్న ఆయన కోలుకొంటారని ఆశించాను. శ్రీ బాలు గారు శివైక్యమ్ కావడం బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. శ్రీ బాలు గారు లేని లోటు తీరనిది... లాంటి చిన్న పదాలతో ఆయనకు నివాళి అర్పించడం కష్టమే. పాట ఆత్మను ఆవాహన చేసుకొని సాహిత్యానికి ప్రాణం పోసిన మధుర గాయకుడాయన. శ్రీ బాలు గారికి తెలుగు భాష మీద ఉన్న మమకారం... పదాన్ని తప్పులు లేకుండా పలకాలనే తపన... నవతరం గాయకులకు ఆదర్శప్రాయమైనవి. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన సొంతం. నా చిత్రాల్లో ఎన్నో హిట్ గీతాలు గానం శ్రీ బాలు గారు కుటుంబానికి నా తరపున, చేశారు.ఆబాల గోపాలం ఆయన పాటలను ఆస్వాదించేవారు. మా కుటుంబంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారు. 16 భాషల్లో దాదాపుగా 40వేలకు పైగా పాటలను పాడి ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. జనసేన తరపున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

## మంత్రి కొడాలి నాని హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి : రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్



రాప్తాడు ( జనస్వరం ) : మంత్రి కొడాలి నాని గారు మాట్లాడుతూ, తాజాగా రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు, దేవాలయాలకు సంబంధించిన ఆస్తుల దోపిడీపై సంచలన వ్యాఖ్యలు చేయటం జరిగింది. దుర్గమ్మ రథానికి సంబంధించిన వెండి సింహాలు మాయమైతే నష్టమేంటి అని, 8 లక్షల రూపాయల విలువైన వెండి సింహాపు విగ్రహాలు మాయమయ్యాయి అని, ఆ 8 లక్షలతో మిద్దెలు కట్టుకుంటామా అని ప్రశ్నించారు. అంతర్వేది రథం దగ్గం ఘటన గురించి మాట్లాడుతూ, 'రథం తగలబడితే నష్టమేంటి అని, కోటి రూపాయల దాకా ప్రభుత్వం ఇస్తోంది కదా అని అన్నారు. ఆంజనేయస్వామి విగ్రహం చెయ్యి విరగ్గొట్టడం గురించి మాట్లాడితే అది బొమ్మే కదా చెయ్యి విరిగితే ఆంజనేయస్వామికి ఏమన్నా నష్టముందా అని వ్యాఖ్యానించారు. ఈ మాటలన్నింటిని హిందువుల తరుపున మేము చాలా తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కొడాలి నాని గారు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అని, మంత్రి అయ్యాక ఆయన నోటికి హద్దూ అదుపూ లేకుండా పోతోంది అని, కేవలం ఎవర్నో తిట్టేందుకే ఆయనకు మంత్రి పదవి కట్టబెట్టినట్లున్నారు ముఖ్యమంత్రి గారు అని, అదే నిజమైతే, కొడాలి నాని గారు తన బాధ్యతను (మంత్రిగా, ప్రజా సంక్షేమం గురించి ఆలోచించకుండా.. కేవలం ప్రత్యర్థులపై బూతులతో విరుచుకుపడ్డం) సక్రమంగా నిర్వహిస్తున్నట్లే భావించాలేమో అని ఆయన తెలిపారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా మాట్లాడిన మంత్రి కొడాలి నాని గారు బహిరంగ క్షమాపణ చెప్పాలని హిదువుల తరుపున జనసేన పార్టీ నుంచి మేము డిమాండ్ చేస్తున్నమని సాకే పవన్ కుమార్ గారు తెలిపారు.

## పాలకులకు విజ్ఞతను ప్రసాదించమని కోరుతూ భీమవరం జనసైనికులు



భీమవరం ( జనస్వరం ) : స్థానిక రైల్వే కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి జనసైనికులు పూలమాల వేసి నివాళులర్పించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు బాధ్యతగా వ్యవహరించాలి గానీ సమాజంలో విద్వేషాలను, అశాంతిని రేకెత్తించేలా మాట్లాడడం తగదని, అలా మాట్లాడేవారికి మహనీయుడు అంబేద్కర్ గారు విజ్ఞతను ప్రసాదించాలని కోరారు. క్రైస్తవులు, ముస్లింలు, హిందువులు అనే తేడా లేకుండా సమాజంలో సోదరభావంతో మెలుగుతున్న ప్రజలమధ్య పాలకులు చిచ్చుపెట్టే వ్యాఖ్యలను చేయవద్దని అన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో హిందూ దేవాలయాలపై జరిగే దాడులను ఖండిస్తున్నామని, మంత్రి కొడాలి నాని గారు మాట్లాడిన భాష చాలా అసభ్యకరంగా ఉందన్నారు. ఇలాంటి నాయకులకు రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ గారు విజ్ఞానాన్ని ప్రసాదించమని కోరామని అన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న జనసైనికునికి రూ. 50 వేల సహాయం చేసిన NRI పిట్టా మూర్తిగారు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం రూరల్ అధ్యక్షుడు చిరంజీవి యువత జాజుల రమణ బాబు గారికి అనారోగ్యం కారణంగా కిడ్నీ మరియు కరోనా వ్యాధితో 20 రోజులగా బాధపడుతున్నాడు. వైజాగ్ అరిలోవ అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసైనికులు వారి కుటుంబానికి జనసేన నాయకులు NRI పిట్టా మూర్తి గారు 50వేలు ఆర్థిక సహాయం చేసారు. గతంలో కూడా పిట్టా మూర్తి గారు తొ్రి ప్రసాద్ కి కూడా 20 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆయనకి ఆరోగ్యం ఇప్పుడు మెరుగుపడింది. అనునిత్యం కష్టాల్లో ఉన్న వారికి ఆయనకి తగినంత లో సహాయం చేస్తున్న మన NRI పిట్టా మూర్తి గారికి నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు మరియు కార్యకర్తలు, చిరంజీవి మెగా అభిమానులు తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని స్థానిక జన సైనికులు తెలియజేశారు.

## లిబియాలో అదృశ్యమైన యువకుల కోసం జనసేన తరుపున ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నాం : టెక్కలి ఇంచార్జ్ కణితి కిరణ్



టెక్కలి ( జనస్వరం ) : ఇటీవల 11 రోజుల క్రితం లిబియాలో అదృశ్యమైన సంతబొమ్మలి మండలం సీతానగరం యువకుల బచ్చల వెంకట రావు, బొద్దు దానయ్య, బచ్చల జోగరావు కుటుంబ సభ్యులను టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు. ఈ సమస్యను జిల్లా కలెక్టరు గారి ద్వారా భారత రాయబార కార్యాలయానికి చేరవేస్తానని అలాగే జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ శివశంకర్ గారి ద్వారా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకు వెళ్లి బాధిత కుటుంబాలకు తగిన న్యాయం చేస్తామని కణితి కిరణ్ తెలిపారు. జనసేన పార్టీ చొరవ తీసుకుంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో సీతానగరం జనసేన యువత కుమారస్వామి, దిలీప్, చిరంజీవి, రవి, టెక్కలి నియోజకవర్గ నాయకులు నర్సిపురం శేఖర్, హరీష్, కొత్తూరు హరి, ముడిదాన రాంప్రసాద్, సిగిలిపల్లి సాయి, సాయి మహంతి పాల్గొన్నారు.

## కొడాలి నాని వ్యాఖ్యలకు నిరసనగా ఆర్డీఓ ఆఫీసు ఎదుట గన్నవరం జనసైనికుల ధర్నా, పోలీసుల అరెస్ట్



కృష్ణా ( జనస్వరం ) : గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు, బీజేపీ నాయకులు కలిసి సంయుక్తంగా కొడాలి నాని చేసిన వ్యాఖ్యలపై ఆర్డీఓ ఆఫీసు ఎదుట రోజు నిరసన తెలపడం జరిగింది. నిరసన తెలుపుతున్న గుడివాడ పోలీస్ వారు అడ్డుకుని అరెస్టు చేసి పెదపారుపూడి స్టేషన్ కి తరలించారు. ఈ విధంగా ప్రజా ఉద్యమాలను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్న చర్యలను ఖండిస్తున్నామని అన్నారు. హిందూ మతాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలను, అలాగే ప్రధాని మంత్రి మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ల మీద వ్యాఖ్యలు చేయడం సరి కాదని అన్నారు. వెంటనే మంత్రి కొడాలి నాని గారిని భర్తరఫ్ చేయాలని అన్నారు..

## డంపింగ్ యార్డ్ సమస్యను తీర్చాలని కోరుతున్న పార్వతీపురం జనసైనికులు



విజయనగరం ( జనస్వరం ) : పార్వతీపురం డంపింగ్ యార్డ్ సమస్య తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సబ్ కలెక్టర్ ని మరియు ఐటిడిఏ పిఓ గారిని జనసేన పార్టీ పార్వతీపురం నియోజకవర్గ కార్యకర్తలు కలిసి వారికి వినతిపత్రం అందించారు. మా డిమాండ్ యొక్క ముఖ్య ఉద్దేశం డంపింగ్ యార్డ్ ను వేరే చోట మార్చడం కాదు. వేరే చోట మార్చడం వల్ల అక్కడున్న ప్రజలు కూడా ఇబ్బంది పడతారు అలా కాకుండా ఇక్కడ ఉన్న చెత్తని "వేస్ట్ మేనేజ్మెంట్" ద్వారా రీసైక్లింగ్ చేసి తిరిగి మున్సిపాలిటీకి ఆదాయ వనరుగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోమని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.


జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl